రోడ్డుప్రక్కనున్న చెట్టు క్రిందకు మూర్తి కారును పోనిచ్చాడు.

మిరుమిట్లుగొలిపే మెరవు. మిన్ను విరిగి మీదపడ్డట్లుగా శబ్దం. కారు వేగాన్ని తగ్గించాడు మూర్తి.

ఎదురుగా వంతెన కూలిపోయి వుంది. మూర్తికి గుండె ఆగిపోయి నట్లయింది. వంతెనమీద పిడుగు పడింది కాబోలు! తను కొంచెము ముందుగా వచ్చి వున్నట్లయితే పిడుగుపడే సమయానికి తన కారు వంతెనమీద వుండేదా!

ఆ ఆలోచన రాగానే అతను భయకంపితుడయాడు. కుక్కపిల్ల అడ్డంరాకుండా వుంటే ... వడగళ్ళు పడకుండా వుంటే ... తన కారు వేగాన్ని తగ్గించకుండా వుంటే ... పిడుగుపడే సమయానికి కారు వంతెనమీద వుండేదా?

మూర్తి కారును వెనక్కు త్రిప్పాడు. వర్షం తగ్గుముఖం పట్టింది. ఆకాశం వెలవెలాపోయింది, తన కుట్ర ఫలించలేదని కాబోలు. కారును ఆపి, ఆ పల్చని వెలుగులో కుక్కపిల్లకోసం చూశాడు. చెట్టు క్రింద చుట్టుప్రక్కల వెతికాడు. కాని అది కన్పించలేదు. తన ప్రాణాల్ని రక్షించటానికి వచ్చింది కాబోలు! లేకపోతే ఆ సమయంలో, ఆ నిర్జన ప్రదేశంలో, ఆ వాతావరణంలో కుక్కపిల్ల తన కారుకు అడ్డంగా రావటమేమిటి?

ఇదంతా తెలిస్తే శ్యాం బెంబేలు పడుతుంది కాబోలు. "మూశారా చినుకుల్లో బయలుదేరకూడదని చెప్తే నామాట విన్నారూ! పైగా నావన్నీ మూఢనమ్మకాలని ఎగతాళి చేశారు! అదృష్టం బాగుండబట్టి గండం గడిచింది. ఇకమీదటనైనా బయలుదేరే టప్పుడు శకునమూగ్రటూ చూసుకొని మరీబయలుదేరండి!" అంటుంది కాబోలు. "జరిగేదేదో జరుగుతుంది కాని ఈ శకునాలు జరగవలసిన దానిని తప్పిస్తాయా?" ఈ మాటంటే శ్యాం వప్పుకోదు ...

మూర్తి అసలీ సంగతులన్నీ శ్యాంకు చెప్పకూడదని నిశ్చయించుకున్నాడు ...

అలవాటును తప్పించి పూర్తిగా చీకటి పడకమునుపే యిల్లు చేరే తనను చూసి 'శ్యాం' ఏమనుకుంటుందోనని ఆలోచించుకుంటూ కారును స్టార్టు చేశాడు మూర్తి.

□□□

---

● ఒకడు : నేను పంపిన చెక్కు అందిందా ?

మరొకడు : రెండుసార్లు అందింది. ఒకసారి మీ నుంచి, ఇంకోసారి బాంక్ నుంచి.



# మనసు-మనుసు

రామనాథం గేటుదాటి నాలుగడుగులువేసి ఒక్కసారి వెనక్కితిరిగి చూశాడు. గేటుకు అటూ యిటూ వున్న స్తంభాల మధ్యలో ఒక నల్ల రాతిపలక మీద, మెరుస్తున్న బంగారపు రంగు అక్షరాల్లో "శ్రీనిలయం" అన్నది తెలుగులోను, ఇంగ్లీషులోను కూడా వుంది. ఆ అక్షరాలు కన్పించటానికే అమర్చిన బల్బు వెలుతురులో అవి కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఇవతలివేపుకూడా యింటి యజమాని పేరు "రాజారావు, బి. కాం.," అతను వ్యాపారం చేస్తున్న సంస్థ పేరు వివరంగా రాసి వున్నాయి. గేటుకు తోరణంలాగా ఏదో మొక్క అందంగా అల్లుకుంది. గేటుకు అటూ యిటూ వున్న స్తంభాలమీది పెద్ద పెద్ద, గుండ్రటి తెల్లటి బల్బులు ఇంటి ముందు వెలుగును విరజిమ్ముతున్నాయి.

"దైవలీల ఎంత చిత్రమైనదీ!" అనుకున్నాడు రామనాథం నిట్టూరుస్తూ. "ఈ సిరీ, సంపదా, అనుభవించడానికి ఒక్కనలుసును కలిగిస్తే, భగవంతుని సొమ్మేం పోయిందో?" అనుకున్నాడు రామనాథం ధోవతీ చివర ఎత్తిపట్టుకుని ముందుకు నడుస్తూ. చీకటి పడుతోంది. కూరల మార్కెట్ కేసి వెళదామనుకున్నా చిల్లర డబ్బులేవీ లేవనే మాట గుర్తొచ్చింది. ఇవాళెందుకో తను ఆ ఇంటిని వదిలి మామూలుగా రాలేక పోతున్నాడు. "కారణం!"— తన స్వంత సమస్యేదో అ యింటితో ముడిపడ్డట్టు అనిపిస్తోంది. "భగవంతుడుఎంతచిత్రమైనవాడూ!" అనుకున్నాడు మరోసారి నడుస్తూ రామనాథం. అతనికి జ్ఞాపకమున్నంతలో యీ రెండేళ్ళలోను, అఇంటిని గురించి, దేవుని లీలగుంచి, విస్తుబోవడం యిది రెండోసారి.

రెండేళ్ళక్రితం రాజారావు జన్మదినోత్సవ సందర్భంలో డిన్నర్ వంటచేయడానికి రామనాథం ఆ యింటితో మొదటిసారిగా పరిచయం అయ్యాడు. ప్రత్యేకంఓ వీశెడు జీడిపప్పు వేయించి ఉప్పూకారం చల్లమన్నారు. ఓ స్టీలు గిన్నెలో పోసి మూతపెట్టి వంటింట్లో గట్టుమీద పెట్టాడు తీసుకుంటారుగదా అని.

పదిరోజుల తరువాత మరేదో

---

కె. త్రిపుర

పండగొస్తే మళ్ళీ వంటకి రామనాధమే వచ్చాడు. ఆశ్చర్యం! ఆ గిన్నె అదే మూల, సగం చీమలుపట్టి తినేసిన జీడిపప్పుతో వుంది. మూత ఎప్పుడు పడిపోయిందో! మొదటిసారిగా అతని మనసు చివుక్కు మన్నది. "ఈ ఐశ్వర్యం కూడా యింతేగాబోలు. తమచేత్తో ఒకళ్ళకి పెడితే ఎంతో సంతోషిస్తారుగదా! వీళ్ళ కాగీత లేదు" అనుకున్నాడు రామనాథం.

ఇవాళ మళ్ళీ ఆ విషయాలన్నీ గుర్తొస్తున్నాయి. తనా యింట ఎప్పుడూ అగౌరవంగా చూడబడ లేదు. అందుక్కారణం తన నిజాయితే. తొమ్మిదిమంది పిల్లల సంరక్షణకోసం తనెప్పుడూ అధర్మ మార్గాన నడవలేదు. తను దరిద్రుడని తెలిసీ భగవంతుడు బిడ్డల్ని ప్రసాదిస్తున్నాడంటే అంతుపట్టని భగవంతుని తత్వమేదో వుంది. తనకి చేతనయిన రెండురకాల ఉద్యోగాలు, యితరత్రా వంటపనీ, అదీ చేస్తూ రెక్కలు ముక్కలయ్యేట్టు చేస్తున్నా రాబడి నెలకి నూటపాతిక మించడం లేదు.

ఇల్లు దగ్గరపడుతోంది. ఏటిమీది గాలి చల్లగా తగులుతోంది శరీరానికి. ఓ విధంగా చూస్తే తనూ అదృష్టవంతుడే. ఎండకి ఎండకుండా, వానకి తడవకుండా, ఓపూరిపాకవేర్పరచుకోగలిగాడు. బ్రతికిచెడ్డవాళ్ళకి లోకంలో గౌరవం వుండదు అనుకున్నాడు. చెట్లక్రింద ఉండేవాళ్ళని ఒంటిపూట తినేవాళ్ళనీ తలుచుకున్నప్పుడు జాలితోకూడిన తృప్తి కలుగుతూంటుంది రామనాధానికి.

లోపల అడుగు పెడుతూనే కడసారిపిల్ల జయలక్ష్మి తన విరిగిపోయిన చెక్కబొమ్మని చంకనేసుకుని పరుగెత్తుకొచ్చింది.

"నాన్నా, అక్క ఇంటికి రాలేదు. నువ్వొచ్చేశావా? బావ అలిగాట్ట నాన్నా! ఎక్కడైనా పెళ్ళికొడుకులు అలుగుతారుగానీ......" జయలక్ష్మి వాగుడు యింకా సాగిపోయేదేగానీ, మూడోపిల్ల మాణిక్యం ఒక్క కసురు కసిరింది—"పోయి ఆడుకో జయా" అంటూ.


మారు మాట్లాడకుండా వరండా మూలకి వెళ్ళి కూర్చుంది జయ.

రామనాథం దొడ్లోకి వెళ్ళి కాళ్ళూ-చేతులు కడుక్కొచ్చి నులక మంచం వాల్చుకు కూర్చున్నాడు. కొంచెం దూరంలో పెద్దల్లుడు లాంతరు స్టూలుమీద పెట్టుకుని ఏదో పుస్తకం చదువుకుంటున్నాడు. వీధి లైటు వెల్తురు మసక మసగ్గా తాటాకుల దడిమీదనుంచి లోపల వడుతోంది. దూరంగా ఎక్కడో మాధాకవళం వాడి రామనామ స్మరణ "రాముల భజనకు రమ్మని పిలిచిన రానన కే, ఓ మనసా! తలగుడ్డ లే తీయండీ! తలలే వంచుతు భజనలు చేయండీ!" వినిపిస్తోంది.

మాణిక్యం మంచినీళ్ళు తెచ్చి







చ్చింది. తాగి గ్లాసు యిచ్చేసి నడుం వాలుస్తూ అల్లుడి మంచంకేసి చూశాడు. రాధ యింకా ఆఫీస్ నుంచి రాలేదా!

తను చేసిన పొరపాట్లలో యిది మొదటిదీ, ముఖ్యమైనదీనూ. పెద్దది రాధకి, ఉపకారమనే పేరుతో అపకారమే చేశాడు. పెళ్ళిచేసి బరువు

దించడంపోయి ఏదో సామెత చెప్పి నట్టు, దూలాన్ని వదిలి దుంగ నెత్తు కున్నాడు. మొగుణ్ణి పోషించడానికి ఏ ట్యూషన్లో ఒప్పుకుంది కాబోలు. ఒక్క నాడూ 'నాకు పెళ్ళిచేసి గొంతుకు ఉరిపోశావు నాన్నా' అనలేదు అను కున్నాడు రామనాథం పడుకున్న అల్లుడి కేసిచూసి.

తెరిచివున్న తలుపులో నుంచి వున్న రెండు గుడ్డి దీపాలను ఎలా పంచుకోవాలో తెలీక పోట్లాడు కుంటున్న పిల్లలు కనిపిస్తున్నారు. రెండోది కాంత వెలపల వున్నట్టుంది —దానికి మాణిక్యం వరండా మూలగా చీకట్లో విస్తరివేసింది. ఆ చీకట్లో అదేం తింటోందో ?

రామనాథం అటునించి ఒత్తిగిలి పడుకున్నాడు. కొద్దిగా ఒరిగిన కొబ్బరిచెట్టు సన్నని శబ్దం చేస్తూంది. ఆహ్లాద కరంగా చల్లటిగాలి వేస్తోంది.

"తనెంత దురదృష్ట వంతుడు!" అనుకున్నాడు రామనాథం. తాటాకుల దడిదాటి కొద్దిగా వెల్తురు పడుతున్న మునిసిపాలిటీ లైటు తప్ప, చుట్టూ చీకటి.

"నాన్నా, నాన్నా" రామనాథం ఆ పిలుపుకు మెల్లిగా తల తిప్పి చూశాడు. జయ !

"ఏం తల్లీ" అన్నాడు.

జయ తండ్రి మంచం మీద కొద్దిగా చోటు చేసుకుని కూర్చుంది. ఏడేళ్ల జయ మూడోతరగతి చదువుతోంది.

"శైలజ, లేదూ! ... ..." జయ సంభాషణా ప్రారంభం ఎప్పుడూ యిలాగే వుంటుంది.

"లేదూ! ఎక్కడి కెళ్ళిందమ్మా ?" అన్నాడు రామనాథం నవ్వుతూ.

"అదికాదు నాన్నా ... ..."

"ఏది కాదమ్మా" అన్నాడు రామనాథం రెట్టిస్తూ.

జయ బుంగమూతి పెట్టుకునీ తండ్రి గుండెలమీద వేలితో రుద్దు తోంది.

"చెప్పు జయా!" అన్నాడు రామ నాథం.

"ఊహుఁ వెక్కిరిస్తున్నావుగా" ఆ పసిగొంతులోని అభిమానానికి ఎప్పుడూ వివశుడైపోతూనే వుంటాడు రామనాథం.

"నే వెక్కిరించడం లేదమ్మా, చెప్పు, చెప్పు, శైలజ వుందీ, తర్వాత ..." అన్నాడు రామనాథం,

"బూట్లు కొనుక్కుంది నాన్నా! నువ్వు చూశ్ళేదుగానీ ఎంత బాగు న్నయ్యని. చిన్న చిన్న బొమ్మ లున్నయ్యి. మాణిక్యం అక్క కు చూపిస్తే రెండు మొట్టికాయలు మొట్టింది, చూడు నాన్నా" అన్నది జయ తల ముందుకి వంచి తండ్రిని చూడమన్నట్లు.

ఎడంచేత్తో జయ తల తడిమి, కుడిచేత్తో తన గుండెలమీదున్న జయ చేతిని తన చేతిలోకి తీసు కున్నాడు. చిన్నచిన్న రబ్బరుగాజులు రెండు చేతికి తగిలాయి.

"శైలజగాను చిరిగూడా పోతోంది. మన మెప్పుడు కొందాం నాన్నా" అన్నది జయ హఠాత్తుగా.

ఇంతసేపూ కుతూహలంగా వరండా స్తంభాన్నానుకుని వింటున్న మాణిక్యం ఒక్కసారి నిట్టూర్చి లోప లికి నడిచింది. లోపల పిల్లలు అన్నాలు తింటున్నారు. జయ మాటలు ఆరునెల్లుగా వింటూనే వుంది తను. పన్నెండు రూపాయలుపెట్టి ఒకత్తెకి గౌను కొనడం మాటలుగాదు. అన్నయ్య ప్రైవేటుగా బి. ఎ. కి వెళ్ళడంతో యీ యేడు అన్నయ్య నుంచి ఎటువంటి సహాయంలేదు. కాంత టైపు నేర్చుకుంటుందట. తను యింకో సంవత్సరం కష్టపడితేగదా, స్కూల్ ఫైనల్ అయ్యేది. పెద్దక్క సంపాదన బావగారి కాఫీకి సరి పోయేటట్టులేదు. మాణిక్యం చిన్నగా నవ్వుకుంది. ఎవరో, ఎక్కడో ఒక జరీచీరకోసం బాధపడ్డట్టు కథ చది వింది. కానీ తనుకి ఒక్క ఇండియన్ ఇంక్ బాటిల్ ? తన ఊహలు, తన చిత్రకళ యిలా నశించాల్సిందే. ఒక్కరూపాయి లేకనా? అంతే అదీ గాదు. ఎప్పుడూ ఏదో అవసరం పీకెలమీది కొస్తూనే వుంటుంది' అనుకుంది మాణిక్యం. అసలా పిల్ల తను వేసిన చిత్రాలమీది డబ్బుతో చెల్లెలికి ఒక్కగౌను కొందామన్న తీరనికోరిక.

రామనాథం కూతురికేసి చూస్తు న్నాడు చీకట్లో. చంద్రోదయం కా దానికి చాలా వ్యవధి వుంది.

ఎనిమిదిమంది పిల్లలూ ఒక ఎత్తూ తొమ్మిదోపిల్ల జయ ఒకత్తే ఒక ఎత్తుగా రామనాథం గమనించి చాలా కాలమే అయింది. ఆ పిల్ల ఆశలు, కోర్కెలు తనస్థితికి నాలుగ మెట్లు పైనే వుండడంచూసి అత నెప్పుడూ నిర్ఘాంత పోలేదు. కాదా అంతే ఎనిమిదిమంది తర్వాత అయిదో ఆడపిల్లగా పుట్టిన జయకి ఏకోరికా తీర్చలేననే విషయం గుర్తొచ్చినప్పుడు అతనికి తప్పకుండా తన దురదృష్టం గుర్తొస్తుంది. మంచి మార్కులతో పెద్దకూతుర స్కూల్ ఫైనల్ ప్యాసయినపుడు "ఇక చదివించలేను" అని చెప్పడానికి ధైర్యం చాల్లేదు. చదువుకోస తండ్రి చదివించడాని కిష్టపడలేదని ఎక్కడ బాధపడుతూందోనని భయపడ్డాడు.

కూతురు "నా స్నేహితురాలి తండ్రి ఒకాయన టైప్ఇన్స్టిట్యూట్

---

● "నాకో పీడకల వచ్చిందోయ్ రాత్రి"

"ఏమిటది ?"

"నాకోసం మా ఆవిడ, సయిరాబానూ దెబ్బలాడుకున్నార్ట. చివరి మా ఆవిడే గెలిచిందట."

నడుపుతున్నాడు. టైప్ నేర్చుకుంటూను నాన్నా' అన్నప్పుడు, కొడుకు బి. ఎ. చదువుతూ యింట్లో గడవని పరిస్థితులలో చెప్పా చెయ్యకుండా ఉద్యోగంలో చేరినప్పుడు 'ఈ పిల్లలు యీ యింటగాదు మరో యింట పుడితే ఎంత సుఖపడేవాళ్ళూ!' అని అనుకోకుండా వుండలేకపోయాడు.

'జయా! రేపు నిన్నోచోటికి తీసికెడతానేం? బోలెడన్ని బొమ్మలు బిస్కట్లు, నీ కేవి కావాలంటే అవే. అన్నట్టు నువ్వడిగిన గౌనూ… …'

జయ ఆసక్తిగా వినడం గమనించాడు రామనాథం.

పెద్దకూతురు, కొడుకు కబుర్లు చెప్పుకుంటూ లోపలికొచ్చారు. జయ మంచంమీద నుంచి ఒక్క గెంతు గెంతి, రాధ కేసి పరుగెత్తింది. 'అక్కా అక్కా, ఎంచక్కా నేనోచోటి కెడతాగా? నీకు చెప్పను, ఏమ్మా యివాళ గౌను కొంటానని… …'

రాధ, జయమాటల్ని మధ్యలోనే తుంచేసింది.

'ఉండమ్మా నే నిప్పు డే గా వచ్చింది. భోంచేసి తీరిగ్గా మాట్లాడుకుందాం. మాతల్లి, జయమంచిదమ్మా' అంటూ లోపలకు వెళ్ళిపోయింది.

జయవచ్చి తండ్రి మంచంమీద పడుకుంది. రామనాథం లేచికూర్చుని కూతురికి చిచ్చికొడుతూ వుండిపోయాడు. రామనాథం స్నానానికి లేచే వేళకి జయ నిద్రపోయింది.

● ● ●

భోజనాల బంతికి అల్లుడు, కూతురు యిద్దరూరాలేదు. కొడుక్కీ, తనకే వడ్డించి వుండడంచూసి,

'వీళ్ళే రే?' అన్నాడురామనాథం. పొయ్యి దగ్గర ఏదో పని చేసుకుంటున్న సుభద్రమ్మ వెనక్కి తిరిగి,

'ప్రొద్దుట్నుంచీ, ఒకటే చిటచిట్లాడిపోతున్నాడతడు. ఏం తగాదా వచ్చిందో ఏమో?' అన్నది.

పెళ్ళయిన ఏడాదిన్నరలోనూ యిటువంటివి అలవాటే గాబట్టి ఏం మాట్లాడకుండా ఔపోసన పట్టాడు.


'రేపు జయను రాజారావుగారి భార్య తీసుకురమ్మంది' అన్నాడు రామనాథం సాయంత్రం నుంచీ బాధపెడుతున్న సమస్యను తేలిక మాటల్లో పెడుతూ.

'ఎందుకుట?' అన్నది సుభద్రమ్మ నవ్వుతూ. కొడుకు తండ్రి సమాధానంకోసం ఒక్కసారి చూచి, అన్నం కలుపుకో సాగాడు.

'ఏం తోచడంలేదుట. రెండు రోజులు వుంచుకుని పంపిస్తానన్నది' అన్నాడు రామనాథం మనసులో చికాకుపడుతూ. అప్పటికి మాణిక్యం వచ్చి గడపమీద కూర్చుంది.

ఆ చికాకు నిజానికి, వాళ్ళడిగినందుకు కాదు. రాజారావుగారి






భార్య 'ఒక ఆడపిల్లను పెంచుకోవాలని వున్నది. మీ ఎరికలో ఎవరన్నా వుంటే చెప్పం'డన్నప్పుడు, 'నా ఎరికలో ఎవరూ లేరండీ, మీరు పెంచుకోవాలనుకుంటే పిల్లలే దొరక్కపోతారా?' అన్నాడు తను. 'లేకపోలేదనుకోండి, అయినా వాళ్ళు నాకు నచ్చలేదు పోనీ, మీ పిల్లల్లో ఒక పిల్లని యివ్వరాదూ? సంతోషంగా పెంచుకొంటాం.' అన్నదావిడ. 'అవును రామనాథం! పంకజం అభిప్రాయం బాగానే వుంది. పోనీ రెండురోజులు వుంచి చూడు. మా అభ్యంతరమేమీ లేదు. ఎటొచ్చీ నీదేమరి!' అన్నప్పుడు, తను నిజంగా విస్తుబోయాడు. అసలా ఆలోచన తనకి రాకపోగా పంకజమ్మ అభిప్రాయాన్ని బలపరుస్తూ, రాజారావుగారు చేసిన సూచన విన్నప్పుడు ఏదో భయంగా కూడా అనిపించింది. 'పోనిద్దూ ఒకళ్ళయినా సుఖపడతారు' అనుకున్నాడు. అయినా ఇప్పుడు సుభద్రకి చెప్పాలనిపించడంలేదు–' పెంచుకోడానికని "చూద్దాం తొందరేం' అనుకున్నాడు రామనాథం.

'తీసికెళ్ళండి సెలవులేగా' అన్నది సుభద్రమ్మ.

ప్రొద్దుట ఏడున్నరకల్లా తయారై పోయింది జయ. ఉన్న వాటిలో కాస్త

మంచి గౌను—అదీ ఒకచోట కుట్టు పడింది—తెల్లటి పాలబుగ్గలు, ఎర్రటి రిబ్బన్లు అందంగాకుచ్చుపెట్టిన రెండు జడలు, పెద్ద పెద్ద నల్లని కాటుక కళ్ళూ—'జుట్టు మరికొంచెం నల్లగా వుంటేనా !... ...' అనుకున్నాడు రామనాథం, తృప్తిగా కూతురికేసి చూసుకుని.

పంకజమ్మ వీళ్ళని చూస్తూనే, సాదరంగా అహ్వానించింది. ప్రక్కనే కూర్చోపెట్టుకుంది జయని. కాఫీ తెప్పించింది తండ్రీ-కూతు ళ్ళిద్దరికీ.

'ఏమ్మా జయా! ఇంక యిక్కడే వుండిపోతావా!' అని పంకజమ్మ అడిగినప్పుడు, రేడియో కవరుమీది అందమైన అబ్బాయి, అమ్మాయి బొమ్మల డిజైను, హాలుమూలల పూలకుండ్లలో పూలు, గోడమీద అందంగా పాకిన వాటరు ప్లాంటు, అద్దాల అలమరులోంచి మెరుస్తున్న బొమ్మలు, బైట వరండాలో బొచ్చుకుక్క, పైన వేలాడదీసిన కుండ్లలోని రకరకాల పువ్వులు చూసి సంతోషంగా తల వూపింది జయ. నిండు మనసుతో, జయను వదలి గేటుదాటి వెళ్ళిపోయాడు రామనాథం.

● ● ●

రెండురోజులు గడిచిన తరువాత రామనాథం, ఆ యింటి గేటుదాటి లోపలి కొచ్చాడు. రాజారావుగారు యింట్లో లేనట్టుంది. అవిడ పైనవుంది కాబోలు. 'జయ యెక్కడుందో. ఉహుఁ, ఇంకెక్క డుంటుంది? ఆవిడ దగ్గరే వుండి వుంటుంది' అనుకున్నాడు రామనాథం, హాల్లో కుర్చీలో కూర్చుంటూ.

'అరె! వచ్చి ఎంతసేపైంది? రంగనాయకీ! జయమ్మను తీసుకురా!' అన్నది అయిదు నిముషాల తరువాత మేడ దిగొచ్చిన పంకజమ్మ.

'జయమ్మా?' రామనాథం మనసు కలుక్కుమంది. ఇదేం పిలుపూ!

జయ మెల్లిగా అడుగులో అడుగు వేసుకుంటూ వచ్చింది. పరుగెత్తుతూ, గెంతుతూరాలేదు. అంతక్రితం యింటి దగ్గర వేసుకున్న గౌను, జయ వంటి మీదకొద్దిగా మాసివుంది. తలమటుకు నున్నగా దువ్వి, పూలు పెట్టి వున్నాయి.

'బొత్తిగా అన్నం తినడమన్నా చేతకాదు' అన్నది పంకజమ్మ నవ్వుతూ. పంకజమ్మకి నలభైపైన వయసు వుండవచ్చు. మెరుస్తున్న చీరలో, పచ్చగా పూర్తిముస్తాబులో వుంది.

'ఎవరిమాట మీరు చెప్పేది?' అన్నాడు రామనాథం.

'అదే, జయమ్మ సంగతి. ఒక్కటీ సయించదంటుంది. ప్రొద్దుట కొద్దిగా బంగాళాదుంపల వేపుడు వేసుకుంది. మొన్న నసలు అన్నమే తినలేదు. నిన్న బాగానే తింది. రెండుపూటులా జడలు మటుకు రంగనాయకి చేత కుదురుగానే వేయించుకొంది.



అన్నట్టు ఒక మైసూర్ శాండల్ సోప్ కొనిపెట్టాను. సీమ బాదం పప్పుల కన్నా, మామూలు బాదం కాయపప్పులు సయిస్తయ్యేటు...'

చిన్నగా నవ్వుతూ, పంకజమ్మ వరసగా చెప్పుకుపోతున్న లిస్టును తెల్లబోయి విన్నాడు రామనాథం. 'ఏవిటిదీ? దాని భోజనానికి కొల బద్ద లేమన్నా పెట్టిందా! వాళ్ళమ్మ ఏం పెడుతుందో, వీళ్ళేంతింటారో, మూడో కంటివాళ్ళకు తెలీదు. పిల్లల భోజనాల, అభిరుచుల విషయంలో తనకి శక్తివున్న మేరా తెచ్చిపడేస్తే, వాళ్ళమ్మకి ఓపికున్నవి వండితే వీళ్ళేం తింటారో!'

'దానిమొహం, ఏదో చిన్నపిల్ల' మొహమాటంగా గొణిగాడు రామనాథం.

'చిన్నపిల్లేం ఖర్మలెండి, పెద్ద మాటలే మాట్లాడుతుంది. నిన్నటికి నిన్న, పెద్దరసాలు ఒకడజను, వాళ్ళకి వీళ్ళకీనని చిన్నరసాలు డజను తెప్పించామా? చిన్నదని చిన్నరసం యిస్తే నేను కోపంగా యివ్వబట్టి పుల్లగా ఉందిట. ఆయనతో యీ గుంటదాని వరసిదీ! ఆయనకి నా మీదసలే అనుమానమా, 'అదేంపని పంకజం' అని నన్నడిగారాయన', అన్నదిపంకజమ్మ కొంచెం సీరియస్‌గా.

షాక్ తిన్నట్లు చూశాడు రామనాథం. కావాలని తెప్పించి యీ పిల్లమీద ఫిర్యాదా! జయకేసి చూశాడు. జయ తండ్రివంకా, పంకజమ్మవంకా చూస్తోంది.

'వెళ్దామా జయా' అన్నాడు రామనాథం తెప్పరిల్లి.

'తీసికెడతారా! ఏం, వుంచండి. ఆయన యింట్లో లేరుకూడాను. రేపు ఆయన వచ్చాక, ఆయనముందే తీసికెడితే నా నెపమేం లేకుండా పోతుంది' అన్నది పంకజమ్మ.

'సరే రేపు తీసికెడతాలేమ్మా' అన్నాడు రామనాథం.

జయ తలవూపింది. జయ యిష్టంగా తలవూపిందో, అయిష్టంగా తల వూపిందో తెలీలేదు.

'చూడండీ, ఈ రోజులు మరీ గడ్డురోజులుగా మారిపోతున్నాయి. మాబోటివాళ్ళ పనే అంతంత మాత్రంగా వుంటే యిహ మీలాంటి వాళ్ళమాట చెప్పాలా? అందుకే లేనివాళ్ల పిల్లయితే నాలుగురోజులు

---

● 'నేను మూడురకాల కళ్ళజోళ్ళు వాడతాను.'

'మూడెందుకు?'

'ఒకటి దూరపుచూపు అనడానికి. ఇంకొకటి దగ్గరిచూపు కోసం. మూడోది ఈరెండూ ఎక్కడున్నాయో వెతకడానికి.'

కడుపునిండా భోజనమన్నా చేస్తుందంటాను నేను. ఆయనది అదో తరహా లెండి. దేవుడికే యిష్టంలేదు, పిల్లల్ని పెంచటం మటుకు ఎందుకంటారాయన. మనకేది యివ్వాలో ఏది యివ్వకూడదో భగవంతుడికి తెలీదా? ఎందుకో యిష్టంలేదు, నాకు పిల్లల ప్రాప్తం లేదుకాబోలు అంటారాయన. కాని పిల్లలుండీ, డబ్బులేకపోతే బాధగాదా? గవర్నమెంటు ఫేమిలీ ప్లానింగంటోంది. ఎందుకూ కుచేల సంతానం, తిన తిండీ, కట్టబట్టా లేకపోయినా. ఎప్పుడో ప్రళయం వచ్చి యీ జనాభా తుడుచుకు పోతుంది. అంతేగానీ, సృష్టికి వ్యతిరేకం చెయ్యగలమా?"

తెల్లబోయిచూస్తూ ఊరుకున్నాడు రామనాథం. అతనికివాళ అంతకన్నా ఏం చేత కావడంలేదు.

"ఇదివరకో పిల్లని తీసుకొచ్చాం. ఆపిల్లా వారంరోజులు, బుగ్గలూ గిగ్గలూపెట్టి బాగానే వుంది. చక్కగా తెల్లటి పక్కమీద స్లోగా ఫానుబెట్టి పడుకోపెట్టేదాన్ని. ఓ రెండు మంచిగౌన్లూ అవీ కొని యిచ్చాను. మర్నాడు ప్రొద్దుట అవన్నీ చంకనిపెట్టుకుని చక్కాపోయింది. నేను నమ్మలేకపోయాను. ఆ మర్నాడు వాళ్ళమ్మ వచ్చి పిల్ల ఉండనంటోందని చెప్పింది. ఏదో సామెత చెబుతారే—ఎంతచేసీ మాఅమ్మవవుతావా? అని. పోనిండి, ఏంచేస్తాం? గీతలేదు" అన్నది పంకజమ్మ.

రామనాథానికి అనుమానంవేసింది, "ఇది తనమీద దెబ్బా ఏమి"టని. అయినా నవ్వుతూ,

"రేపు ప్రొద్దున వస్తాను మరి" అంటూ వెళ్ళిపోయాడు. వెనకనుంచి పంకజమ్మ నిర్లక్ష్యంగా చూస్తోంది.

● ● ●

ప్రొద్దుట ఎనిమిది కావొస్తోంది, రామనాథంరాజారావుగారితోటలో అడుగు పెట్టేటప్పటికి. ముందున్న తోటలో యిద్దరుపనివాళ్ళు మొక్కలు కత్తిరిస్తూ, గొప్పులు త్రవ్వుతూ పని చేస్తున్నారు. వేసవి అయినా తోట పచ్చగానిగనిగలాడుతోంది. "వాళ్ళు చెప్పినట్లల్లా విని యీ భాగ్యం అబ్బుకునే గీత ఎవరికో?" అనుకున్నాడు. రామనాథానికి డబ్బును గురించి తమాషా అభిప్రాయం ఒకటుంది— 'డబ్బు దేంవుంది, కుక్కను కొడితేరాల్తుం'దని. ఇది ఏర్పడడానికి కారణం నిరంతరం శ్రమ పడుతూ, దరిద్రంలో జీవిస్తూ— పెరుగుతూ కూడా రూపాయికి బేడవడ్డీ చొప్పున వడ్డీకిచ్చే వాళ్ళని ఎరిగుండడమే! దాంతోసుఖపడ్డా,దాచుకున్నా,కనీసం కడుపునిండా తిన్నా బాగుండిపోను. కాని మస్తుగా ఏ నాటు సారాయో తాగేసి, ఏ పేవ్‌మెంటుమీదో ఒళ్ళెరగకుండా నిద్రపోవడం. ఏం జీవితాలో అనుకునేవాడు.



రాజారావుగారు పేపరు చదువుకుంటున్నారు. రామనాథాన్ని చూస్తూనే "రావయ్యా, రా, పిల్లను తీసికెళ్తా నన్నావు కేమిటీ?" అంటూ ప్రశ్నించారు.

"ఏం లేదండీ. వాళ్ళమ్మా,అక్కయ్యా బెంగపెట్టుకున్నారు" అన్నాడు రామనాథం నవ్వుతూ, చేతులు నలుపుకుంటూ. ఏమనుకున్నాడో ఏమో ఒక్క క్షణం రాజారావుగారు రామనాథాని కేసి చూసి "రంగనాయకీ జయను తీసుకురా?"అని కేకేశారు.

రంగనాయకి జయనుతెచ్చి ముద్దుపెట్టుకుని హాల్లో వదిలేసి వెళ్ళింది.

"జయ చాలా బుద్ధిమంతురాలయ్యా" అన్నాడు రాజారావుగారు.

"అమ్మా! బాబుగారికి నమస్కారం పెట్టు వెళదాం" అన్నాడు రామనాథం. జయ నమస్కారం పెట్టింది. రామనాథం రాజారావుగారితోచెప్పి జయ చెయ్యి పట్టుకుని బైటికి నడిపించు కొచ్చాడు.

ఒక్కసారి వెనక్కి తిరిగి చూశాడు రామనాథం గేటు దాటుతూనే. కొబ్బరిమట్టల వెనకాలగా అందంగా హుందాగానిలబడ్డ రెండంతస్తులమేడ గుమ్మాలకి, కిటికీలకి సిల్కుతెరలు వ్రేలాడుతూ కనిపించాయి. దీర్ఘంగా నిట్టూర్చి "నిజం. నేనెవర్ని? దైవలీల శంకించడానికి!" అనుకున్నాడు రామనాథం.

ఒక ఏడేళ్ళ పిల్లని ఓర్చలేని పంకజమ్మ స్వభావం రామనాథానికి నవ్వు తెప్పించింది. "జయా! నిన్ను ఎలా చూశారూ?" అని అడుగుదామని కూడా విరమించుకున్నాడు. అడిగి ఆ పిల్ల మనసులో ఆ యింటిమీద ద్వేషభావాన్ని, తనమీద అలసత్వాన్ని ఏర్పరచటం తప్ప లాభం ఏంవుంటుంది అనుకున్నాడు. నడుస్తున్న జయని ఎత్తుకుని మెల్లిగా నడవడం మొదలెట్టాడు. ఆ పిల్లమీద చెప్పలేని జాలి పొంగుతోంది. తను అనుకున్నంత దురదృష్టవంతుడు కాడు. తన పిల్లలు దరిద్రాన్ని అసహ్యించుకుని ఐశ్వర్యంకేసి పోతారని ఎలా అనుకున్నాడూ?

"దింపు నాన్నా, నడవగలను. ఎలా ఆయాసపడుతున్నావో చూడు" అన్నది జయ తండ్రి గుండె రాస్తూ. జయను దింపుతుంటే ప్రొద్దున పెద్దకూతురిచ్చిన నోట్లు చేతికి తగిలాయి. "ఈ నెల పన్నెండురూపాయలు దాచాను నాన్నా. ఆయన నాలుగు రూపాయలిమ్మని కోపం తెచ్చుకున్నారు. అందుకే తెస్తానన్నరోజుకి గాను తేలేకపోయాను. ఆనాలుగూ కూడా

త్వరలో యిస్తాను. వెధవది ఇన్నేళ్ళ నుంచీ ఉద్యోగం చేస్తూ పసిదాని మనసు తీర్చలేకపోయాను" అన్నది రాధ ఎనిమిదీ చేతులో పెడుతూ. తన దగ్గరున్న నాలుగూ కలిపి గౌను కొందామనుకున్నాడు.

"జయా! గౌను కొనుక్కుందాం, వస్తావా?" అన్నాడు.

జయ మొహం చిట్లించి "వద్దు నాన్నా" అన్నది. రామనాథం ఆశ్చర్యంగా కూతుర్ని చూశాడు.

"వద్దు! అక్కకి సిరాబుడ్డీ-బొమ్మ లేనుకోరూ—అది కొను నాన్నా" అన్నది.

ఇంతసేపు తను గమనించలేదు గాని, జయ అంత ఉత్సాహంగా లేదు. తన కోరికలతో తన్నే బలి చేస్తారని పసిమనసు విరిగిపోయిందా? లేక తనకోరికలని త్యాగం చెయ్యగలగడం నేర్చుకుంటోందా? భయంగా జయను చూస్తూ నడుస్తున్నాడు రామనాథం.

"జయా కోపం వచ్చిందామ్మా" అన్నాడు జయ చిటికెనవేలు పట్టుకుని నడిపిస్తూ.

"ఆ గౌను నాకు వద్దేవద్దు. ఆ డబ్బు వాళ్ళిచ్చారా? అక్కడ చుట్టు కంపుకొట్టే తోటమాలి ముద్దుపెట్టుకున్నాడు. బుంగమీసాలు వాడూను. ఆ గౌనుకోసమేగా నన్ను వాళ్ళింట్లో దింపావు నాన్నా" అన్నది జయ గంభీరంగా. అయినా కళ్ళల్లో నీళ్ళు చిమ్మాయి.

"ఛా పాపిష్టివాణ్ణి. నీ మనసు తెలుసుకోలేకపోయా నమ్మా. ఈ డబ్బు రాధక్క యిచ్చింది గౌను కొనిపెట్టమని. వాళ్ళది కాదిది, ఒట్టు!" అన్నాడు రామనాథం — జేబులో నోట్లుతీసి జయ అరచేతిలో పెట్టి గుప్పిటమూస్తూ, అనుమానంగా చూస్తున్న జయకు నమ్మకం కలిగేలా చెబుతూ.

"నిజంః" ఒక్క వెలుగు వెలిగింది జయ ముఖం. "నిజం తల్లీ" ఎత్తుకుని ముద్దుపెట్టుకున్నాడు.

జయ చేతిలోని నోట్లు జాగ్రత్తగా తండ్రిజేబులో పెట్టేసింది. "నువ్వు మంచివాడివినాన్నా! కాదు, కాదు. మనింట్లో అందరూ మంచివాళ్ళే నాన్నా" అన్నది జయ రెండర చేతుల్తోనూ తండ్రి బుగ్గలమీద రాస్తూ.

ఇల్లు దగ్గరపడుతోంది. చంకలోనుంచి దిగిపోయి ఉత్సాహంగా చేతులు తిప్పుతూ కబుర్లు చెబుతున్న జయను చూస్తుంటే ప్రపంచంలోని సుఖదుఃఖాలన్నీ త్రాసులో ఒకవేపు, జయా తనూ ఒకవేపు కనిపిస్తున్నారు రామనాథం కళ్ళకి. □□□



# సెక్రటరీ



యద్దనపూడి సులోచనారాణి

( గతసంచిక తరువాయి )

జయంతిని మిసెస్ కరుణాకరం ఇంటిదగ్గర దించేసి శేఖరం క్లబ్‌కి వెళ్ళిపోయాడు. కారులోంచి దిగుతున్న జయంతిని చూసి కరుణాకరం బట్లర్ నివ్వెరపోయాడు. చాలా రోజులక్రితం అప్పుడప్పుడు వనితా విహార్ పనిమీద వచ్చి గంటలు గంటలు ఇక్కడ వరండాలో వెయిట్ చేయడం వాడికి తెలుసు. వాడు ఆశ్చర్యం నుంచి తేరుకోకముందే ప్రమీల పరుగెత్తుకుంటూ వచ్చి జయంతిని చేయిపట్టుకుని ఆదరంగా లోపలికి తీసుకు వెళ్ళింది.

"అదేమిటి మీరు రారూ!" అంది కార్ బ్యాక్ చేసుకుంటున్న శేఖరాన్ని.

"నాకు పనుంది. మొత్తానికి తొమ్మిది లోపల వస్తాలే!"

"అంతేనా?। ఆడవాళ్ళ టైమని—"

"నీ మొహం!" నవ్వేశాడు శేఖరం.

"తప్పకుండా రావాలిసుమా!" ప్రమీల చెయ్యి వూపుతూ అంది.

లోపలికి వస్తూండగా—"మీరలా ఉన్నారేం?" అని సమాధానంకోసం చూడకుండా "ఈ చీర చాలాబాగుంది. కాదు కాదు. ఈ చీరలో మీరు చాలా బాగున్నారు" అంది.

జయంతికి కొద్దిగా ఆశ్చర్యం అనిపించింది. ప్రమీల యింత మాట్లాడుతుందని, అందులో వంటరిగావున్నప్పుడు తనతో—అస లనుకోలేదు. జయంతిని చూస్తూనే మిసెస్ కరుణాకరం లేచి వచ్చింది.

"ఎవరీ అమ్మాయి?" ఎవరో అడిగారు.

"జయంతి. మా ప్రమీల స్నేహితురాలు."

జయంతి ఓ ప్రక్కగా కూర్చుండిపోయింది.

అక్కడున్న వాళ్ళలో చాలామంది అపరిచితులే. ఒకళ్ళిద్దరు మటుకు జయంతిని చూసి ఆగి "ఈ